గుండెపోటుతో అడ్డి వ్యాపారి మృతి

సదానందం (ఫైల్)

కాశీబుగ్గ, ఫిబ్రవరి 3: వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ ఆవరణలో సోమవారం ఉదయం గుండెపోటుతో ఓ అడ్డివ్యాపారి మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కరీమాబాద్ గుండుబావికి చెందిన కడారి సదానందం(58) మార్కెట్‌లో అడ్డి వ్యాపారం చేస్తున్నారు. రోజూ మాదిరిగానే మిర్చి పాట తర్వాత మార్కెట్ ప్రధాన కార్యాలయం ముందు స్నేహితులతో టీ తాగుతున్నాడు. ఈ క్రమంలో గుండెపోటు వచ్చి కింద పడిపోయాడు. అక్కడున్న వారు సీపీఆర్ చేసి సమీపంలోని ప్రైవేట్ వైద్యశాల సమాచారం అందించారు. హాస్పిటల్‌కు చెందిన వారు వచ్చి సీపీఆర్ చేసి, 108కు సమాచారం అందించగా వారు ఘటనా స్థలానికి చేరుకొని మృతిచెందినట్లు నిర్ధారించారు. మృతదేహాన్ని కరీమాబాదులోని నివాసానికి తరలించారు. కరోనాతో భార్య, కుమారుడు గతంలోనే మృతి చెందారు. ప్రస్తుతం కోడలు, మనుమండ్లతో ఉంటున్నాడు. మార్కెట్ కార్యదర్శి పోలెపాక నిర్మలతోపాటు అధికారులు, చాంబర్ ప్రతినిధులు, వ్యాపారులు ఘటనా స్థలానికి చేరుకొని ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

నోటీసులు ఇస్తున్న ఎంపీవో, కార్యదర్శి

'అక్రమ నిర్మాణాలు చేస్తే చర్యలు తప్పవు'

నర్సంపేట, ఫిబ్రవరి 3: అక్రమ కట్టడాలు నిర్మిస్తే చర్యలు తప్పవని ఎంపీవో టీ రామ్మోహన్ హెచ్చరించారు. సోమవారం మండలంలోని రాజుపేట గ్రామ పంచాయతీ పరిధిలోని నర్సంపేట-మల్లంపల్లి ప్రధాన రహదారిలో అక్రమ కట్టడాలు నిర్మిస్తున్న వారికి ఎంపీవో టీ రామ్మోహన్, గ్రామ పంచాయతీ కార్యదర్శి బీ సాయిరాం నోటీసులు అందించారు. ఎంపీవో మాట్లాడుతూ రాజుపేట గ్రామ పంచాయితీ ఏజెన్సీ గ్రామమైనందున 1/70 పీసా చట్టం వర్తిస్తుందని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం గృహ నిర్మాణాలు చేపట్టాలని సూచించారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/s: Shriram Finance Limited, Huzurabad Branch. I issue the following notice to general public. My client intends to grant to loan to title Nagula Krishnamurthi, S/o: Nagula Rajeshwar Rao, Age: 44 years, Occ: Business, R/o: H.No. 1-16, Somadevarapalle village Dharmasagar mandal of Hanamakonda dist by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if anyone have any claims, charges mortgages, Sale agreements Court Attachment, court disputes etc., shall be informed to the address mentioned below in writing within 7 days from the date of this notice otherwise, later objections will not bind my client in this regard

SCHEDULE OF THE PROPERTY

All that the Residential House with open place bearing House No. 2-62/6/1/3/T, an extent of 260.94 Square yards or 218.17 Square meters, covered with RCC roof plinth area 1143.25 Square feet's & ACC sheet plinth area 304.50 Square feet's, within the boundaries on:
East: 10'-0" wide Road,
West: House of Moutam Chiranjeevi,
North: House of Yeshaboina Ashok,
South: House of More Ramulu
is situated at Somadevarapalle village Dharmasagar mandal of Hanamakonda dist
Date: 03-02-2025
Sd/- **G. LAXMANA MURTHY,** Advocate
Huzurabad. Cell No. 94403 69866

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

BUILDING FOR SALE
★H.No: 2-6-75, Circuit House, Nakalgutta Hanamkonda, Ground floor Bldg, 160.7 Sq.yds, 1000 sqft RCC buildup area, East Facing, 1.15 Cr. Clear tittle, Brokers pls excuse. **Contact: 9949912347, 999896 12347, 63025 53816.**
NTW-000

CHANGE OF NAME
★I, **Seelam Mani Chandana** (NEW NAME), R/O H. No 4-42, Narashimhula Gudem Village, Kusumanchi Mandal, Khammam Dist, 507159 Telangana State, India, changed my name from **Seelam Dimple** (OLD NAME) to **Seelam Mani Chandana** (NEW NAME) for all purposes.
NTW-000

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

'గ్రీవెన్స్ సెల్'కు 103 దరఖాస్తులు

- పెండింగ్ అర్జీలను త్వరగా పరిష్కరించాలి
- వినతులు స్వీకరించిన కలెక్టర్ సత్యశారద

ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ సత్యశారద

ఖిలావరంగల్, ఫిబ్రవరి 3: వరంగల్ కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌సెల్‌లో 103 వినతులు వచ్చాయి. కలెక్టర్ సత్యశారద వినతులు స్వీకరించారు. తమ వ్యవసాయ భూమి సాగు చేసుకోకుండా ఎండీ సైదులు అడ్డుపడుతున్నాడని రాయపర్తి మండలం కాట్రపల్లికి చెందిన లింగమ్మ, ఎల్లయ్య దంపతులు ఫిర్యాదు చేశారు. పక్కన భూమి ఉన్న యజమానులు ఎండీ సైదులు, ఎండీ యాకూబ్ కలిసి చంపేస్తామంటూ బెదిరిస్తున్నారని, న్యాయం చేయాలని ఫిర్యాదులో కోరారు. మట్టెవాడ ప్రభుత్వ స్కూల్‌లో ఇటీవల జరిగిన పరిణామాలపై పోలీస్ విచారణ జరిపించాలని కోరుతూ ఎస్ఎన్‌సీఆర్‌పీఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. గ్రేటర్ వరంగల్ 32వ డివిజన్‌లో హెల్త్‌సెంటర్ భవన నిర్మాణానికి ఓరుగల్లు జిల్లా సహకార సేవా సంఘంలోని 20గుంటల భూమిని కేటాయించాలని కార్పొరేటర్ పల్లం పద్మ కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చారు. సమయపాలన పాటించని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని బీఎస్ఎఫ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కాడపాక రాజేందర్, ఏబీఎస్ఎఫ్ కార్యదర్శి బోట్ల నరేష్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. నర్సంపేట పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థినిని చితకబాదిన ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలని కోరారు. 80ఏళ్ల చరిత్ర గల అజంజాహి మిల్లు కార్మిక భవనాన్ని కూల్చిన కాసం నమశ్శివాయ షాపింగ్ మాల్ నిర్మించేందుకు యత్నిస్తున్నాడని అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో వరంగల్ కలెక్టరేట్ ఎదుట నిరసన చేపట్టి, కలెక్టర్‌కు వినతిపత్రం అందచేశారు. రిజిస్ట్రేషన్‌తోపాటు జీడబ్ల్యూఎంసీ అనుమతులు రద్దు చేసి మిల్లు యూనియన్ ఆఫీసు స్థలంలో నూతన కార్మిక భవనాన్ని నిర్మించాలని పేర్కొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణికి వచ్చిన 103 దరఖాస్తుల్లో 34 భూ సంబంధిత సమస్యలు, కలెక్టరేట్‌కు 16, డీఆర్డీవోకు 4, జీడబ్ల్యూఎంసీకి 7, పోలీసుశాఖకు 7చొప్పున వచ్చినట్లు వివరించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు పరిష్కరించలేని దరఖాస్తులను ఆయా దరఖాస్తుదారుడికి స్పష్టంగా తెలియజేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలన్నారు. డీఆర్వో విజయలక్ష్మి, వరంగల్, నర్సంపేట ఆర్డీవోలు సత్యపాల్‌రెడ్డి, ఉమారాణి, డీఆర్డీవో కౌసల్యాదేవి, జడ్పీ సీఈవో రాంరెడ్డి, హౌసింగ్ పీడీ గణపతి పాల్గొన్నారు.

సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

బల్దియా గ్రీవెన్స్‌లో కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న బాధితులు

వరంగల్: ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని బల్దియా కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. సోమవారం కార్పొరేషన్ కౌన్సిల్ హాల్‌లో నిర్వహించిన గ్రీవెన్స్‌లో నగరవాసులు సమస్యలపై కమిషనర్‌కు వివరించారు. 10వ డివిజన్ పద్మాక్షి కాలనీలో రోడ్డుకు ఇరువైపులా బాక్స్ డ్రెయిన్ వంకరగా నిర్మిస్తున్నారని, పరిశీలించి సరిచేయాలని మాజీ కార్పొరేటర్ మిద్దెల బాబు కోరారు. కేయూ రెండో గేట్ ఎదురుగా ఉన్న మైసూర్ బేకరీ నుంచి దుర్వాసన భరించలేకపోతున్నామని విద్యారణ్యపురికి చెందిన బుచ్చిరెడ్డి ఫిర్యాదు చేశారు. 42వ డివిజన్ రంగశాయిపేట యాదవనగర్ నుంచి మైసమ్మ గుడి వరకు సీసీ రోడ్డు, డ్రెయినేజీ నిర్మించాలని కాలనీవాసులు వినతిపత్రం అందజేశారు. 43వ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర కాలనీలో కనీస వసతులు లేక ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. 36వ డివిజన్ చింతల్ ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద మిషన్ భగీరథ పైన్ లైన్ పగిలి నీరు వృథాగా పోతోందని, వెంటనే మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కమిషనర్‌కు విన్నవించారు. 41వ డివిజన్ విశ్వనాథ కాలనీలో సీసీ రోడ్డు, కరెంట్ స్తంభాలు వేయాలని కాలనీవాసులు వినతిపత్రం అందజేశారు. కమిషనర్ మాట్లాడుతూ గ్రీవెన్స్ వినతుల పరిష్కారంపై ప్రత్యేకంగా దృష్టిసారించాలన్నారు. అదనపు కమిషనర్ జోనా, ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, సీఎంహెచ్‌వో రాజారెడ్డి, హెచ్‌వో రమేశ్, బయాలజిస్ట్ మాధవ రెడ్డి, ఇన్‌చార్జి సిటీ ప్లానర్ రవీంద్రరాడేకర్, డిప్యూటీ కమిషనర్లు ప్రసన్నరాణి, రాజేశ్వర్, ఎంహెచ్‌వో రాజేశ్, పన్నుల అధికారి రామకృష్ణ పాల్గొన్నారు.

ఖిలావరంగల్ ఏఓలుగా ఇన్‌చార్జిలే..

కరీమాబాద్, ఫిబ్రవరి 3: ఖిలావరంగల్ మండల వ్యవసాయ శాఖ అధికారులుగా ఇన్‌చార్జిలే కొనసాగుతున్నారు. వరంగల్ మండల వ్యవసాయ శాఖ అధికారులకు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగిస్తున్నారు. ఖిలావరంగల్ మండలానికి పూర్తి స్థాయి వ్యవసాయ శాఖ అధికారులను ప్రభుత్వం ఇప్పటివరకు నియమించలేదు. ఒకే ఒక్క క్లస్టర్ వరంగల్ మండలానికి పూర్తిస్థాయి అధికారి ఉండగా, రెండు క్లస్టర్లుగా ఉన్న ఖిలావరంగల్ మండలానికి ఇన్‌చార్జిలే దిక్కయ్యారు. ప్రభుత్వం ఇప్పటికైనా పూర్తిస్థాయి మండల వ్యవసాయ శాఖ అధికారిని నియమించాలని రైతులు కోరుతున్నారు.

కరీమాబాద్‌లో అన్నదానం

అన్నం వడ్డిస్తున్న కార్పొరేటర్ పల్లం పద్మ

కరీమాబాద్, ఫిబ్రవరి 3: కరీమాబాద్‌లో మైసమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం గోనె రాంప్రసాద్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. 32వ డివిజన్ కార్పొరేటర్ పల్లం పద్మ, మాజీ కార్పొరేటర్ పల్లం రవి, మైసమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు అన్నదానం ప్రారంభించారు. 32వ డివిజన్ ఎస్ఆర్ఆర్ తోటలోని అంగన్‌వాడీ కేంద్రంలో కార్పొరేటర్ పల్లం పద్మ చిన్నారులకు పలకలను పంపిణీ చేశారు. ఐసీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

సింహద్వార నిర్మాణానికి భూమిపూజ

ఖానాపురం, ఫిబ్రవరి 3: మండలంలోని బుధరావుపేట వెంకటేశ్వరస్వామి ఆలయ సింహద్వార నిర్మాణానికి సోమవారం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మహాలక్ష్మి వెంకటనర్సయ్య, టీ రవీందర్ రావు, వెంకటనారాయణ, చెడుపాక ఉపేందర్, హేమలత, ఉమారాణి, లాల్‌పాషా పాల్గొన్నారు.

తాటిచెట్టు పైనుంచి పడి గాయాలు

చెన్నారావుపేట, ఫిబ్రవరి 3: తాటిచెట్టు పైనుంచి పడి గీతకార్మికుడికి గాయాలైన ఘటన మండలంలోని ఉప్పరపల్లిలో సోమవారం జరిగింది. గ్రామానికి చెందిన మండ నరేందర్ రోజువారీ వృత్తిలో భాగంగా సోమవారం కల్లు తీసేందుకు తాటిచెట్టు ఎక్కాడు. ప్రమాదవశాత్తు జారి కిందపడగా తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు ప్రథమ చికిత్స తర్వాత నర్సంపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

రుణమాఫీ, బోనస్ అందరికీ వర్తింపజేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ

నర్సంపేట, ఫిబ్రవరి 3: రైతు రుణమాఫీ, సన్నవడ్లకు బోనస్ అందరికీ వర్తింపజేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ అన్నారు. సోమవారం పట్టణంలోని పార్టీ మండల కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం రైతు రుణమాఫీ కొందరికే చేసిందని, రూ.42వేల కోట్లు రుణమాఫీ చేయాల్సి ఉండగా, రూ.18వేల కోట్లు మాత్రమే మాఫీ చేసిందని విమర్శించారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా మిగతా రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వడ్లకు ఇస్తామన్న బోనస్ కొందరికే డబ్బులు వేసిందని, మిగతా రైతులకు బోనస్ డబ్బులు విడుదల చేయాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహరాములు, క్లస్టర్ ఇన్‌చార్జిలు మోతె పద్మనాభరెడ్డి, కోమండ్ల గోపాల్‌రెడ్డి, మోటూరి రవి, కందుల రాజిరెడ్డి, లకిడె రాజేశ్వర్ రావు, నాయకులు రవి, కుమారస్వామి, వీరన్న, భిక్షపతి, రమేశ్, గోవర్ధన్ ఉన్నారు.

'చలో హైదరాబాద్'ను విజయవంతం చేయాలి

పోస్టర్లు ఆవిష్కరిస్తున్న సినీగేయ రచయిత మిట్టపల్లి, ఎమ్మార్పీఎస్ నాయకులు

నర్సంపేట, ఫిబ్రవరి 3: 'లక్షల డప్పులు - వేల గొంతులు' చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సినీగేయ రచయిత మిట్టపల్లి సురేందర్ పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని వాసవీ కల్యాణ మండపంలో పోస్టర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం ఈనెల 7న నిర్వహించే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షుడు కళ్లెపల్లి ప్రణయ్‌దీప్, సర్పంచ్‌ల ఫోరం నర్సంపేట మండల మాజీ అధ్యక్షుడు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు కొడారి రవన్న, ఉద్యోగుల సంఘం నాయకుడు పుల్ల శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు తడుగుల విజయ్, ఐక్య ప్రజా నాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కన్నం వెంకన్న, అడ్వకేట్ బొట్ల పవన్ ఉన్నారు.

ఖానాపురంలో పోస్టర్ ఆవిష్కరణ

ఖానాపురం: 'లక్షల డప్పులు - వేల గొంతులు' సభను విజయవంతం చేయాలని ఎమ్మెస్పీ రాష్ట్ర నాయకుడు తడుగుల విజయ్ కోరారు. సోమవారం మండల కేంద్రంలో ఎమ్మెస్పీ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. ప్రణయ్‌దీప్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నాగరాజు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా నిరసన

ఖిలావరంగల్‌లో నిరసన తెలుపుతున్న ఐద్వా ప్రతినిధులు

ఖిలావరంగల్, ఫిబ్రవరి 3: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదలకు భారం మోపేలా ఉందని ఐద్వా, పీఎస్ఎం, సీఐటీయూ, కేవీపీఎస్, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం ఖిలావరంగల్ చమన్‌లోని బీఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి బడ్జెట్‌లో అన్యాయం జరిగిందన్నారు. ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా ఒక్క ఫ్యాక్టరీ కూడా ఏర్పాటు చేయించడంలో విఫలమయ్యారని విమర్శించారు. నాయకులు కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఆరూరి రమేశ్ కుమార్, ఎస్ఎఫ్ఐ అధ్యక్ష, కార్యదర్శులు యార ప్రశాంత్, చుక్క ప్రశాంత్, పీఎస్ఎం జిల్లా కార్యదర్శి వలదాసు దుర్గయ్య పాల్గొన్నారు.

నేడు ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి వర్గ సమావేశం

నర్సంపేట, ఫిబ్రవరి 3: మండలంలోని మాధన్నపేటలో మంగళవారం ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి వర్గ సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా కమిటీ సభ్యుడు కొత్తకొండ రాజమౌళి తెలిపారు. సోమవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ పార్టీ వివిధ జిల్లాల నుంచి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు హాజరుకానున్నట్లు తెలిపారు. పార్టీ క్షేత్రస్థాయి నుంచి నిర్మాణం, ప్రజా ఉద్యమాల కార్యాచరణ, ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌పై సమావేశంలో చర్చించనున్నట్లు వివరించారు. మాజీ సర్పంచ్ కర్నె సాంబయ్య, పార్టీ గ్రామ కార్యదర్శి అనుమాల రమేశ్ ఉన్నారు.

మౌలిక వసతులు కల్పించాలి

ఖిలావరంగల్, ఫిబ్రవరి 3: ప్రధానమంత్రి స్కూల్ ఫర్ రైజింగ్ ఇండియా (పీఎంశ్రీ) పథకం పథకం ద్వారా ఎంపికైన ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని కలెక్టర్ సత్యశారద అన్నారు. సోమవారం కలెక్టరేట్ వీసీ సమావేశ మందిరంలో పీఎంశ్రీ పథకం కింద జిల్లాలో ఎంపికైన 16 ప్రభుత్వ పాఠశాలల ప్రిన్సిపాళ్లతో కంపోనెంట్ల వారీగా మంజూరైన నిధులు, చేసిన వివిధ అభివృద్ధి పనులపై సమీక్షించారు. ఆమె మాట్లాడుతూ పీఎంశ్రీ పథకం ద్వారా ఎంపికైన పాఠశాలల్లో చదివే విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నతమైన స్థానాల్లో ఉండేలా ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలయ్యే ఈ పథకానికి సర్వ శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో నిర్వహణకు జిల్లాకు ఇప్పటివరకు రూ.కోటి 22లక్షల 38వేలు మంజూరైనట్లు చెప్పారు. ఈ నిధులతో ప్రభుత్వ పాఠశాలల్లో ఫిజిక్స్, కెమిస్ట్రీ, సైన్స్ ల్యాబ్‌లు, లైబ్రరీల ఏర్పాటు, ఫిజికల్ ఫిట్నెస్, వెజ్ కిచెన్ గార్డెన్లు ఏర్పాటు చేయాలన్నారు. డీఈవో జ్ఞానేశ్వర్, సెక్టోరల్ అధికారి వేణుగోపాల్ పాల్గొన్నారు.

డీట్ వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలి

జిల్లాలోని నిరుద్యోగులు, ప్రస్తుతం చదువుతున్న ఐటీఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, ప్రొఫెషనల్ విద్యార్థులకు డిజిటల్ ఎంప్లాయ్ మెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ (డీట్) వెబ్‌సైట్‌లో నమోదు చేసుకునేలా కృషిచేయాలని కలెక్టర్ సత్యశారద అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని వీసీ హాల్‌లో డీట్‌పై జిల్లా స్థాయి కమిటీ సమన్వయ సమావేశం జరిగింది. ఆమె మాట్లాడుతూ డీట్ యువతకు ప్రైవేటు రంగంలో నిరంతర ఉద్యోగ కల్పనకు తోడ్పడుతుందన్నారు. కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు, అప్రెంటీసిషిప్, ఇంటర్న్‌షిప్‌ల వివరాలు డీట్‌లో అందుబాటులో ఉంటాయన్నారు. డీఆర్వో విజయలక్ష్మి, జిల్లా పరిశ్రమల అధికారి సాల్మాన్ రాజు, డీఆర్డీవో కౌసల్యాదేవి, జిల్లా ఉపాధి కల్పనాధికారి మల్లయ్య, జిల్లా యువజన క్రీడల అధికారి సత్యవాణి పాల్గొన్నారు.

స్ఫూర్తి పైలెట్ ప్రాజెక్టుగా ఖానాపూర్ ఎంపిక

వరంగల్ డీఆర్డీఏ, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు లైఫ్ స్కిల్‌పై అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన 'స్ఫూర్తి' పైలెట్ ప్రాజెక్టు కింద ఖానాపూర్‌ను ఎంపిక చేసినట్లు కలెక్టర్ సత్యశారద ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా, మండల స్థాయి ప్రత్యేక అధికారులు ప్రతి శనివారం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుకు స్కిల్ డెవలప్‌మెంట్, నైతిక విలువలు, జీవన నైపుణ్యాలపై స్ఫూర్తి కింద అవగాహన తరగతులు నిర్వహిస్తారని తెలిపారు.

ఇద్దరు విలేకరులపై కేసు నమోదు

పర్వతగిరి, ఫిబ్రవరి 3 : బెదిరించి డబ్బులు డిమాండ్ చేసిన ఇద్దరు విలేకరులపై పోలీస్‌స్టేషన్‌లో సోమవారం కేసు నమోదైంది. ఎస్సై బోగం ప్రవీణ్ తెలిపిన వివరాల ప్రకారం.. బోనాల సాంబయ్య (నవ తెలంగాణ), దొడ్డ శ్రీనివాస్ (వీ6 వెలుగు) ఓ కాంట్రాక్టు పనుల విషయంలో డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారని, లేకుంటే పేపర్‌లో రాస్తామంటూ బెదిరించారని జేసీబీ ఆపరేటర్ దుంప వేణు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.

శ్మశానవాటిక అభివృద్ధికి సహకరించాలి

కరీమాబాద్, ఫిబ్రవరి 3: ఉర్సు ప్రాంతం ఉప్పరోనికుంటలో ఉన్న హిందూ శ్మశానవాటిక అభివృద్ధికి ప్రజలు సహకరించాలని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి కోరారు. సోమవారం హిందూ శ్మశానవాటిక అభివృద్ధి కోసం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ శ్మశానవాటికలోకి మురుగునీరు రావడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పలువురు సమాధులు నిర్మించడంతో అభివృద్ధి పనులకు ఆటంకం కలుగుతోందన్నారు. శ్మశానవాటిక అభివృద్ధి కోసం ఈనెల 5న సమష్టిగా నిర్ణయం తీసుకుని కార్యాచరణ చేపడతామన్నారు. బత్తిని అఖిల్, బైరి నాగరాజు, పూజారి విజయ్, వనం కుమార్, ఆవునూరి రామ్మూర్తి, గుడిమెల్ల రాజు, పసునూరి రమేశ్, కనుకుంట్ల రవి పాల్గొన్నారు.

శ్రీ తారకరామ పరపతి సంఘం నూతన కమిటీ

శ్రీతారకరామ పరపతి సంఘం కొత్త కమిటీ ఎన్నిక

కరీమాబాద్, ఫిబ్రవరి 3: శ్రీతారకరామ పరపతి సంఘం 40 వసంతాల వేడుకలు కరీమాబాద్‌లోని లక్ష్మీనగర్‌లో ఘనంగా నిర్వహించి నూతన కమిటీ ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా బత్తిని లింగయ్య, ప్రధాన కార్యదర్శిగా దద్దనాల రమేశ్, ఉపాధ్యక్షులుగా చింతపట్ల మురళీ, సహాయ కార్యదర్శిగా దద్దనాల రమేశ్, ప్రధాన కోశాధికారిగా టేకుమట్ల కుమారస్వామి, సహాయ కోశాధికారులుగా ఎనబోతుల రవికుమార్, మహారాజు భరత్, ఆర్గనైజర్లుగా నేల్ల రాజు, కమటం వేణుగోపాల్, మూల రాజ్‌కుమార్ ఎన్నికైనట్లు తెలిపారు.

మాజీ ఎమ్మెల్యే ఆరూరికి మాతృ వియోగం

అరూరిని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే రాజయ్య

జఫర్‌గఢ్, ఫిబ్రవరి 3 : వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్ తల్లి వెంకటమ్మ అనారోగ్యంతో సోమవారం మృతిచెందారు. సమాచారం తెలుసుకున్న స్టేషన్ ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి వేర్వేరుగా మండలంలోని ఉప్పుగల్లులో వెంకటమ్మ పార్థివ దేహంపై పూలమాలలు ఉంచి నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు నరేశ్‌గౌడ్, ధనుంజయ్ ఉన్నారు.

వసతిగృహాల్లో అధికారుల విచారణ

నెక్కొండలో విచారణ జరుపుతున్న తహసీల్దార్ రాజ్‌కుమార్, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్

నెక్కొండ, జనవరి 3: మండలంలో వసతి గృహాలను అధికారులు సోమవారం సందర్శించి విచారణ చేపట్టారు. కలెక్టర్ ఆదివారం వసతిగృహాలను ఆకస్మికంగా తనిఖీ చేసి, నిర్వహణ అస్తవ్యస్తంగా మారిందని ఇద్దరు ప్రిన్సిపాల్స్, బోధన, బోధనేతర సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. కలెక్టర్ తనిఖీ సమయంలో పలు విషయాలపై ఆగ్రహం వ్యక్తంచేశారు. పరిస్థితి చక్కదిద్దాలని కలెక్టర్ ఆదేశాల మేరకు మండల కేంద్రలోని తెలంగాణ గురుకుల పాఠశాల, కళాశాల, పెద్దకొర్పోలులోని కేజీబీవీలో జిల్లా వ్యవసాయాధికారి కె.అనురాధ, తహసీల్దార్ రాజ్‌కుమార్, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, ఎంఈవో రత్నమాల విచారణ జరిపారు. నివేదికను కలెక్టర్‌కు అందించనున్నట్లు అధికారులు తెలిపారు.

ముగిసిన క్రికెట్ పోటీలు

గీసుగొండ, ఫిబ్రవరి 3: మండలంలోని గంగదేవిపల్లిలో క్రికెట్ పోటీలు సోమవారం ముగిశాయి. విన్నర్‌గా కాశీబుగ్గ టీమ్, రన్నర్‌గా చంద్రయ్యపల్లి టీమ్ నిలువగా డాక్టర్ కాళీప్రసాద్‌రావు ట్రోఫీలు ప్రదానం చేశారు. ఆయన మాట్లాడుతూ క్రికెట్‌లో రాణించేవారికి భవిష్యత్తు ఉంటుందన్నారు. విజయచందర్‌రెడ్డి, భారతి కాలేజ్ చైర్మన్ జయశ్రీ సంజయ్, రాములు, శ్రీనివాస్, జాన్‌విక్రమ్ పాల్గొన్నారు.

వాహనదారులకు కౌన్సెలింగ్ ఇస్తున్న ఆర్పీఎఫ్ ఎస్సై వెంకటేశ్వర్లు

స్టాండ్‌లోనే పార్క్ చేయాలి

ఖిలావరంగల్, ఫిబ్రవరి 3: వరంగల్ రైల్వేస్టేషన్‌కు వచ్చే ప్రయాణికులు తమ వాహనాలను స్టాండ్‌లోనే పార్క్ చేయాలని ఆర్పీఎఫ్ ఎస్సై జీ వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం రైల్వేస్టేషన్ ప్రాంగణంలో నో పార్కింగ్ జోన్‌లో నిలిపి వాహనాలు సీజ్ చేశారు. ఆయన మాట్లాడుతూ రైల్వే యాక్టు ప్రకారం సీజ్ చే